# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 496 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, సబ్ ఎడిటర్ : డాక్టర్. ప్రకాష్ జాదవ్, గురువారం.23.10.2025 పేజీలు :6 వెల : రూ.4




## కొడవల్ల. నాగమణి కుటుంబానికి అండగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్







**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ది:- 22/10/2025 బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ కి చెందిన కొడవల్ల. నాగమణి కాన్సర్ కారణంగా ఇటీవల అకాల మరణం చెందారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ గారి దృష్టికి తీసుకు వెళ్ళగా వారి స్వగృహం ఇందిరమ్మ కాలనీ నందు వెళ్లి అర క్వింటా బియ్యం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, శ్రీను, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

## రేవంత్ రెడ్డి పాలన ఆగమాగం సగం సగం ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, నివాస్ న్యూస్ అక్టోబర్ 22**

సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కల, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్ల, మక్కలకు కొనుగోలు కేంద్రాలను ఆలస్యం చేసింది . రైతులు ఇప్పటికే దళారులకు రూ.1600కు అమ్ముకోవడం జరిగిందన్నారు. ప్రతీ ఎకరానికి 18 క్వింటాళ్లు మాత్రమే మక్కలు కొంటాం అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కోతలు పెడుతున్నావని ప్రశ్నించారు. పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి. దొంగలు పడ్డంక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు పంట అంతా అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి. ఇప్పటికే 14 వేల క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారు. రేవంత్ రెడ్డి పాలన ఆగమాగం.. సగం సగం, ఏదైనా పథకం కొనదాకా వెళ్లిందా..? అని ప్రశ్నించారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయాలని.. అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి డిమాండ్ చేశారు.

## స్వర్గీయ పసుపులేటి చలమయ్య స్వర్గీయ పసుపులేటి లక్ష్మదేవి చిత్రాని గీసిన సిరింగుల శ్రీనివాస్




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలం తప్పట ఓబాయపల్లె గ్రామానికి చెందిన పసుపులేటి వినోద్ అయన సామజిక సేవ కార్యమాల్లో చురుకుగా పాల్గొని మైదుకూరు నియోజకవర్గం లో నిరుపేదలకు అయన చేయని కార్యక్రమాలు లంటూ లేవు మానవసేవే మాధవసేవ అనే పదానికి పసుపులేటి వినోద్ నిదర్శనం నేటి యువతకు ఆదర్శం అయన తల్లిదండ్రులు పసుపులేటి చలమయ్య లక్ష్మీదేవి ఇటీవల కాలంలో ఒక యాక్సిడెంట్ లో మరణించారు అయన పసుపులేటి వినోద్ పుట్టెడు దుఃఖంతో ఉన్న సేవకార్యక్రమాలు ఆపలేదు అయన జీవితం ప్రజలకే అంకితమన్నారు మంచి మనసున్న వినోదన్న సేవలు మరువలేనివి మైదుకూరు ప్రాంతానికి చెందిన సుపరిచితులు మంచి మనసున్న వ్యక్తి వినోదన్న సేవలు మరువలేనివి ఆపదలో ఎవరున్నా నేనున్నా అంటూ ముందుకు వచ్చే వినోదన్న మనుసు వెన్నతో పోలుస్తూ ఉంటారు తమ వంతు సహాయం చేసి మానవత్వం ఉన్న మనిషిగా సమాజంలో గుర్తింపు పొందాడు అతని కుటుంబ సభ్యులు తన సహాయాన్ని వెనుక నుండి తట్టి లేపుతూ ముందుకు పోవాలని సహకరిస్తూ పేదవారి కష్టంలో ఆదుకుంటూ ముందుకు పోతున్న వినోదన్నా జీవితం ఎప్పటికీ కొలువ లేనిది అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు ఆయనకు ఎంతో సన్నిహితంగా స్నేహంగా ఒక సలహాదారునిగా ఉన్న పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలం తోలేరు గ్రామానికి చెందిన డీ వై న్యూస్ రిపోర్టర్ సిరింగుల శ్రీనివాస్ పసుపులేటి వినోద్ తల్లిదండ్రుల యొక్క చిత్రాన్ని అద్భుతంగా గీసి వినోద్ కుమార్ కి గిఫ్ట్ గా ఇచ్చారు










## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 22**

అమిత్‌షా నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి మరింత సేవ చేయాలని పవన్ ఆకాంక్ష.

## తురకపాలెంలో మళ్లీ జ్వరాలు

గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మెలియోడోసిస్ బ్యాక్టీరియా వల్ల జ్వరాలతో అధికారికంగా 30 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే తాజాగా పలువురికి జ్వరాలు రావడం బుధవారం కలకలం రేగింది. గ్రామానికి చెందిన ఐదుగురు ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండ్రోజుల వ్యవధిలో ముగ్గురు ఆస్పత్రిలో చేరారు. మంగళ, బుధవారాల్లో శీలం సలోమి, జెట్టి అనూష, శ్యామ్యూల్ జ్వరాలతో ఆస్పత్రికి వచ్చారు. గ్రామానికి చెందిన వారు ప్రస్తుతం ఐదుగురు చికిత్స పొందుతున్నారని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ తెలిపారు. వీరి ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఇబ్బందేమీ లేదని చెప్పారు.

## రెండేళ్లలో ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలిసీఎం రేవంత్ రెడ్డి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 22రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న ఉస్మాని యా నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, బుధవారం అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై తన నివాసంలో ముఖ్య మంత్రి .రేవంత్ రెడ్డి, బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరా లను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు అయన సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యు త్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోకసారి సమా వేశమై ఏవైనా సమస్య లుంటే పరిష్కరించు కుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు.. ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆసుపత్రికి వివిధ రహదా రులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం సూచించారు.

# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# కూలి కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## -కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



బొల్లారం: అక్టోబర్ 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి) బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తికి చెందిన శంకర్ (వయస్సు 19), 15 రోజుల క్రితం దుర్గా భవాని మాల ధరించి, తులజా భవాని అమ్మవారి దర్శనానికి వెళ్తూ ప్రమాదానికి గురై, ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. శంకర్ తండ్రి రమేష్ రోజువారీ కూలీ (దినసరి కూలీ) పని చేస్తున్నప్పటికీ వారి పూట గడవడం కష్టమైన పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు, బొల్లారం కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. గాయపడిన శంకర్‌ను, బాధలో ఉన్న ఆ తల్లిదండ్రులను ఓదార్చి, తనవంతు సహాయంగా రూ. 10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సాయం అందించారు. జాగ్రత్తగా ఉండండి, మీకు ఏ కష్టం వచ్చినా,ఒక కొడుకుగా మీ ఎల్లవేళలా అండగా ఉంటాను అని వారికి మాట ఇవ్వడం జరిగింది.

# అర్హులైన స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

## తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా ,వినతి



**అమీన్పూర్: అక్టోబర్ 22 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

అమీన్పూర్ మండలంలోని అర్హులైన, స్థానికంగా నివాసం ఉంటున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో అమీన్పూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ, అమీన్పూర్ మండలం,పట్టణంలో వేలాదిమంది అసంఘటిత కార్మికులు గత అనేక సంవత్సరాలుగా స్థానికంగా నివాసం ఉంటున్నారని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైనందున అనేక పరిశ్రమలలో కాంట్రాక్టు కార్మికులుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని,భవన నిర్మాణ కార్మికులు ఆటో, ట్రాక్టర్, ప్రైవేట్ బస్ డ్రైవర్లు, ఇండ్లలో పని చేసేవాళ్లు,మట్టి పని చేసే వాళ్ళు, ప్రైవేటు స్కూళ్లలో, హాస్పిటల్స్ లో,షాపింగ్ మాల్స్ లో ఇలా అనేకమంది కార్మికులు ఉన్నారని అన్నారు. చాలీచాలని జీతాలతో, సొంత ఇల్లు కొనుక్కోలేక,ఇంటి అద్దెను కట్టలేక, విద్య వైద్యం ఖర్చులు భరించలేక ఆర్థికంగా వెనుకబడి ఇబ్బందులకు గురవుతూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అనేకమంది అర్హులైన పేదలు ఇంటి స్థలం కోసం, ఇందిరమ్మ ఇళ్ల కోసం,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో అప్లికేషన్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో దాదాపు 5 వేలకు పైన ఇండ్లు నిర్మించి ఉన్నాయని కానీ అర్హులైన ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం,ప్రతినిధులు స్థానికంగా నివాసం ఉంటున్న అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని చెప్పారు లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సత్తిబాబు, జిలాని, సునీత,పద్మావతి,మల్లేశ్వరి,సుజాత,లావణ్య, యాదయ్య, రాజేష్ పాల్గొన్నారు.

# హక్కులకోసంపోరాడినవీరుడుకొమురం భీం కొమురం భీం పోరాటం అందరికీ ఆదర్శనీయం

## తెలుగు ఉపన్యాసకులు, సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామం.ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన గొప్ప వీరుడు కొమురం భీమని తెలుగు ఉపన్యాసకుడు, సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో కొమురం భీం 124 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ జల్,జంగల్,జమీన్ అనే నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన మన్యం వీరుడు,గోండు వీరుడు కొమురం భీం అని,ఆయన చేసిన పోరాటంతోనే ఆదివాసీలకు గుర్తింపు వచ్చిందని భీం చేసిన పోరాటాలు మరువలేనివని,గిరిజనుల పాలిట భీం దైవమని కొనియాడారు.అనాదిగా వెనుకబడ్డ ఆదివాసి,గిరిజన బాలబాలికలకు ప్రభుత్వం నాణ్యమైన విద్య అందించాలని విజ్ఞప్తి చేశారు.ఏజెన్సీ ప్రాంతాల పరిరక్షణ,షెడ్యూల్ ఏరియా హక్కుల పరిరక్షణకై పోరాడినపుడే ఆదివాసీలకు భవిష్యత్తు ఉందని తెలిపారు.

# రాఘవేంద్ర స్వామిని దర్శించిన మంత్రులు



నివాస్ న్యూస్ ప్రతినిధి.మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని బుధవారం కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజు, మంత్రి వాకిటి శ్రీహరి కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. అంతకుముందు మాంచాలమ్మ ఆలయంలో కార్తిక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా. ధన్వాడ మండలం లింగంపల్లి గ్రామం.రైతుల కోసం కిసాన్ యాప్ ప్రారంభం ముందుగానే బుకింగ్ సౌకర్యం పత్తి క్వింటాలుకు ?8,110 కనీస మద్దతు ధర అందిస్తున్న ప్రభుత్వం పత్తి ఉత్పత్తిలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో మంత్రి శ్రీహరి నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం లింగంపల్లి గ్రామంలోని భాగ్యలక్ష్మి కాటన్ మిల్‌లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఈ రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, జిల్లా కలెక్టర్, పలు ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

రైతుల సంక్షేమం దృష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించామని తెలిపారు. పత్తి క్వింటాలుకు ?8,110 కనీస మద్దతు ధర ఎం ఎస్ పి అందించబడుతుందని పేర్కొన్నారు. రైతులు బారులు తీరకుండా సౌకర్యంగా పత్తి అమ్ముకునేందుకు 'కిసాన్ యాప్' ను ప్రారంభించామని చెప్పారు. ఈ యాప్ ద్వారా రైతులు కొనుగోలు కేంద్రానికి వెళ్లే సమయాన్ని ముందుగానే బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. రైతులకు యాప్ వాడకంపై పూర్తి అవగాహన కల్పించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి ఉత్పత్తిలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉందని పేర్కొంటూ, జిల్లా రైతుల కృషిని మంత్రి అభినందించారు.

# పేద మున్నూరు కాపు కులస్తులను ఆదుకుంటాం

**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**



ఆపదలో ఉన్న మున్నూరు కాపు కులస్తులను ఆదుకుంటామని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ అన్నారు. ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మరణించిన మల్లం సాంబశివరావు కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించిన తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు. పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామ నివాసి మల్లం సాంబశివరావు ప్రైవేట్ ఎలక్ట్రీషన్ గా కరెంట్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు.20 వ తేది సోమవారం నాడు ఉదయం పాండురంగాపురం గ్రామంలో కరెంటు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడు.వారిది చాలా నిరుపేద కుటుంబం కావడం ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ నివాసులు పూసల విశ్వనాథం,గుండాల వెంకటనారాయణ లు తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి మున్నూరు సంఘం సభ్యులైన చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, మద్దుల వీర మోహన్ రావు,వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఎడవల్లి నవీన్, బాలినేని నాగేశ్వరరావు, మేడిశెట్టి సాంబశివరావు, బాదర్ల జోషి, ముళ్లపాటి శ్రీకాంత్ ఇంకా ఇతర సంఘం సభ్యులతో మాట్లాడి వారందరి నుండి 42,716/- రూపాయల విరాళాలు సేకరించి బుధవారం నాడు పాండురంగాపురం గ్రామానికి వెళ్లి మల్లం సాంబశివరావు కుటుంబ సభ్యులకు ఈ యొక్క డబ్బులు అందించడం జరిగినది. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ పట్టణ, మండల ప్రాంతంలో ఉన్నటువంటి పేద మున్నూరు కాపు కులస్తులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి తమ సంఘం ముందుంటుందని మున్నూరు కాపు కులస్తుల అభ్యున్నతి కోసం పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని, గతంలో జగన్నాథపురం గ్రామానికి చెందిన శ్రావణపు పెద్దయ్య అనారోగ్యంతో మరణించినప్పుడు వారి కుటుంబానికి 46203/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, సోముల గూడెం గ్రామానికి చెందిన పెద్దనీటి అనసూర్య ప్రమాదవశాత్తు మరణించడంతో ఆమె కుటుంబానికి 69000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశామని, పాల్వంచ పట్టణ ప్రాంతానికి చెందిన కోలా అంజన్ రావు కుమారుడు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 72,816/- రూపాయలు ఆర్థిక సహాయం అందించామని, మొండికట్ట గ్రామానికి చెందిన కుడకా వెంకన్న ఆరోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 27,816/- రూపాయలు ఆర్థిక సహాయం అందించామని, ఈరోజు మల్లం సాంబశివరావు కుటుంబానికి 42,716/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని పేద మున్నూరు కాపు కులస్తులను ఆదుకోవడానికి తమ సంఘ సభ్యులు ఎల్లవేళలా తమ శాయశక్తుల మేరకు వారి సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా విరాళాలు అందించినటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అలాగే రాబోయే రోజులలో ఎవరికి ఆపద వచ్చినా ఇలాగే సహాయ, సహకారాలు అందించాలని,తమ సంఘం ఏర్పాటు చేసిన తర్వాతనే మున్నూరు కాపు కుల ధృవీకరణ పత్రాలు జాప్యం కాకుండా జారీ చేయబడుతున్నాయని,మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం ముందు ఉండి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పూసల విశ్వనాథం, చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, పూసల కొండలరావు, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి, గుండాల వెంకట నారాయణ, గల్లా శోభన్ బాబు, మల్లం వెంకన్న, సోమా వెంకటరెడ్డి,ఆడెపు దయాకర్,కూరెల్లి మురళి మోహన్, తాటి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కాలువ లో కరెంటు స్తంభం తొలగించండి



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ : పాల్వంచ పట్టణం



ఒడ్డుగూడెం నందలి ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద మురికి కాలువలో కరెంటు స్తంభం ప్రవహించే నీటికి అడ్డంగా ఉ ఒడడం వలన మురికి కాలువ లోని నీరు చిన్న వర్షానికి రోడ్డెక్కి చిన్న సైజు జలపాతాన్ని తలపిస్తుంది.దీనివల్ల రోడ్ పాడవతుంది మరియు వాహనదారులు, పాదచారులు చాలా ఇబ్బంది పడుతున్నారు..దయచేసి అధికారులు తక్షణ చర్యలు తీసుకోగలరు.. దయచేసి సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి ఈ సమస్యని పరిష్కరించాలని ఒడ్డుగూడెం ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# కందికొండ జాతర పనులు పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం

## ఎంపిడిఓ వీరబాబు,ఎస్ ఐ సంతోష్ రావు



కురవి అక్టోబర్ 22(నివాస్ న్యూస్): బుధవారం రోజున ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసన సభ్యులు డా.రాంచంద్రు నాయక్ ఆదేశానుసారం మేరకు నవంబర్ 5వ తేదీన జరగనున్న కందికొండ జాతర పనులను మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, ఎంపీడిఓ వీరబాబు, అధికారులు, మండల నాయకులు,గ్రామ నాయకులు పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో సీరోల్ ఎస్ ఐ సంతోష్ ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బాలాగాని శ్రీనివాస్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్, కందికొండ గ్రామ అధ్యక్షుడు దువ్వ సైదులు, సీనియర్ నాయకులు ముత్తిలింగం,అయ్యగారి పల్లి అధ్యక్షుడు దొంగల జనార్ధన్ రెడ్డి,యాకుబ్ పాషా,కాంగ్రెస్ పార్టీ సిరోల్ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు,చందు,దేవేందర్,పేరం వెంకన్న,బత్తుల వీరన్న,రామ్మూర్తి,ఎం.వెంకన్న,కోర్ని రజినీకాంత్,మండల యూత్ ఉపాధ్యక్షుడు దయ్యాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# జూ.ఎన్టీఆర్ ఫొటోలు మార్ఫింగ్.తెలంగాణ ఫ్యాన్స్ ఆగ్రహం

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 22 సోషల్ మీడియాలో అసభ్యకరమైన రీతిలో పోస్టులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్‌కు ఫిర్యాదు ఎన్టీఆర్ ప్రతిష్ట దెబ్బతీసేలా ఉన్న ఆ పోస్టులను తక్షణమే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరిన నందిపాటి మురళి.



# ప్రయివేటీకరణ ప్రతిపాదన విరమించుకోవాలి

కాకినాడ : నగరపాలక సంస్థ పార్కుల ప్రయివేటీకరణ ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా ఉన్న కలెక్టర్ ఆదాయాన్ని సమకూర్చుకునే పేరుతో నగరంలోని 9 పార్కులు ప్రయివేటు వారికి అప్పగించడానికి ఆహ్వానిస్తున్నట్లు చేసిన ప్రకటన రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. పార్కులు ప్రయివేటు వారికి అప్పగిస్తే ఫీజులు వసూలు చేస్తారని, దీంతో ప్రజలు పార్కుల్లో సంచరించే అవకాశాన్ని కోల్పోతారని అన్నారు. గత టిడిపి పాలనలో వివేకానంద పార్క్ ప్రయివేటీకరణ చేయాలని చేసిన ప్రయత్నాలను నగర ప్రజలు సమిష్టిగా తిప్పికొట్టారని గుర్తు చేశారు. గత మూడేళ్లుగా నగరపాలక సంస్థకు ఎన్నికలు లేకపోవడంతో 15 ఆర్థిక సంఘం నిధులు విడుదల కాలేదన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోతున్నాయన్నారు. నగర అభివృద్ధికి కావాల్సిన నిధులను ప్రజాప్రతినిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రాబట్టేలా కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయం కోసం పార్కులను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాసంఘాలను, రాజకీయ పక్షాలను కూడగట్టి ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ధ్వంసమైన రహదారులపై బీఆర్ఎస్ డిజిటల్ నిరసన.

ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారులపై మండిపాటు



**నివాస్ న్యూస్ సుజాతనగర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల పరిధిలోని సర్వారం, లక్ష్మీదేవి పల్లి, మంగపేట ప్రాంతాల్లో రహదారుల దయనీయ పరిస్థితిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిజిటల్ నిరసన చేపట్టారు. గుంటలపాలైన రోడ్లు, ఎత్తిపోతుల్లా మారిన మార్గాలు, లో లెవెల్ వంతెన పాడై,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు మార్గదర్శకత్వంలో ఈ డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించారు. స్థానిక నాయకులు ధ్వంసమైన రహదారుల వద్ద సెల్ఫీలు తీసి, ఫోటోలు,వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తూ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని బయటపెట్టారు.

ఈ సందర్భంగా లావుడ్యా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ..

సర్వారం,లక్ష్మీదేవి పల్లి మరియు మంగపేట రహదారులు పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారాయి. లో లెవెల్ వంతెన మరమ్మతులు అత్యవసరం. ప్రభుత్వం వెంటనే స్పందించాలి. మౌనంగా ఉంటే పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద ముట్టడికి సిద్ధమవుతాం అని హెచ్చరించారు. తక్షణమే మరమ్మతులు చేయాలనీ బీఆర్ఎస్ డిమాండ్ చేసిందిఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భానోత్ లక్ష్మణ్,మాలోత్ భీముడు, మాలోత్ రాందాస్,మాలోత్ కుమార్,భానోత్ జమ్లా, బానోత్ నెహ్రూ,భూక్యా నీల, మాలోత్ మంగు,మాలోత్ అశోక్ బాబు,మాలోత్ రూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు పట్టణ శివారులో నిషేధిత మత్తు పదార్థమైన గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు.




తిరువూరు పట్టణ శివారులో నిషేధిత మత్తు పదార్థమైన గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా పోలీసులు ముందస్తు తనిఖీ చేపట్టి, చిట్టెల X రోడ్డు వద్ద మోటార్ సైకిల్ పై వెళ్తున్న ముగ్గురు యువకులను ఆపగా, వారి వద్ద గంజాయి పట్టుబడింది.

వారి వివరాలు:

కొత్తపల్లి వసంతరావు (వయసు 23, తిరువూరు)

పితాని చంద్రశేఖర్ ఏ సాయి (వయసు 22, విజయవాడ)

తాడి రవిశేఖర్ (వయసు 26, విజయవాడ)

వారి వద్ద నుండి 1.5 కేజీలు గంజాయి పట్టుబడినది. వారు మత్తు పదార్థాన్ని సీలేరు నుండి కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. గంజాయి మూడు ప్యాకెట్లుగా ఉంటూ ప్రతి ప్యాకెట్ లో అరకేజీ బరువు ఉండగా, వాటిని పోలీసుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మోటార్ సైకిల్ (AP 39 QC 8930 - Yamaha MT–15) ద్వారా గంజాయి రవాణా చేసినట్లు నిందితులు అంగీకరించారు. ముద్దాయిలు తమ అధీనంలో ఉన్న గంజాయిని అమ్మడానికి తెచ్చినట్లు విచారణలో వెల్లడించారు. ఈ తనిఖీ ప్రక్రియలో మధ్యవర్తులుగా ఇద్దరు VRO లు, డిప్యూటీ తహసీల్దార్ గుమ్మడి విజయ కుమార్ గారు, ఫోటోగ్రాఫర్ పాల్గొన్నారు

# యువత మేలుకో ఈ దేశాన్ని ఏలుకో

## కీసరలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం





**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర, అక్టోబర్ 22**

మేడ్చల్ జిల్లా కీసరలో ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కె.ఆర్.కె. డిగ్రీ కాలేజ్ విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరం అక్టోబర్ 22 నుండి 28 వరకు కొనసాగనుంది. ఈ శిబిరంలో భాగంగా విద్యార్థులు గ్రామీణ ప్రజల్లో సామాజిక అవగాహన, ఆరోగ్య సంరక్షణ, విద్యా ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి యువతలో మాదకద్రవ్యాల పట్ల దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సందేశం ఇవ్వనున్నారు. అదే విధంగా పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, బాలికల విద్య ప్రాధాన్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. శిబిరం ప్రారంభ సందర్భంగా కీసర అంబేద్కర్ చౌరస్తా నుండి కె.ఆర్.కె. డిగ్రీ కాలేజ్ వరకు విద్యార్థులు "యువత మేలుకో %–% ఈ దేశాన్ని ఏలుకో" నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజల్లో చైతన్యం కలిగించే నినాదాలతో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు, కె.ఆర్.కె. కాలేజ్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించడం, సామాజిక బాధ్యతలు నేర్పించడం ఎన్ఎస్ఎస్ లక్ష్యమని అధ్యాపకులు పేర్కొన్నారు. సమాజాభివృద్ధి, పర్యావరణ సంరక్షణ, గ్రామీణ ప్రగతికి యువత ముందుండాలని వారు సూచించారు.

# శ్రీనగర్ కాలనీలో మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరం

స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ముందుండటం అభినందనీయం



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరంను బుధవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్వచ్ఛంద సంస్థలు సమాజ సేవలో ముందుండటం అభినందనీయం. లయన్స్ క్లబ్ చేపట్టిన ఉచిత కంటి పరీక్షలు, అనంతరం ఉచిత శస్త్ర చికిత్సలు చేపట్టడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. శిబిరం నిర్వహణలో భాగస్వామ్యమైన శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ యాజమాన్యం,వైద్య బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. రానున్న రోజుల్లో మారుమూల మరియు ఏజెన్సీ పల్లెల్లో కూడా ఇలాంటి మరిన్ని వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, సమగ్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే అన్నారు. సమాజ ప్రయోజనా లకు సంబంధించిన ప్రతి కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి సీనియర్ లయన్ కోనేరు పూర్ణచందర్ రావు, జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా,లయన్స్ సభ్యులు మొరిశెట్టి మోహన్ రావు, కూర శ్రీధర్, శ్రీశైలం,జయకుమార్,వర్ధన్ రావు,కోనేరు నాగేశ్వరరావు, వికాస తరంగిణి సభ్యులు రమాదేవి, షాబు,వెంకటేశ్వర్లు,శరత్ మాక్స్ విజన్ వైద్య బృందం పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేపట్టిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 22**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏ ఓటర్ ను అడిగినా ఇదే మాట...ఈసారి నవీన్ యాదవ్ అన్న గెలుపు పక్కా.

# మహిళా కూలీలపై పిడుగు

పొన్నూరు : కలుపుతీత పనులకు వెళ్లిన ఇద్దరు మహిళా కూలీలు పిడుగుపాటుతో మృత్యువాత పడిన ఘటన పొన్నూరు శివారు ఇటికెంపాడు పొలాల్లో బుధవారం జరిగింది. పొన్నూరు పట్టణం 23వ వార్డుకు చెందిన వలపర్ల కమల అలియాస్ మరియమ్మ (45), షేక్ ముజాహిద (45), నీలం మాణిక్యమ్మ తోపాటు 10 మంది వరకు పొన్నూరు శివారులోని ఇటికెంపాడులో వరి పొలాల్లో కలుపుతీతకు వెళ్లారు. పని చేస్తుండగా మధ్యాహ్న సమయంలో వర్షం పడడంతో ముగ్గురూ చెట్టుకిందకు వెళ్లారు. ఉన్నట్టుండి పిడుగు పడటంతో మరియమ్మ, ముజాహిదా అక్కడికక్కడే మృతి చెందారు. మాణిక్యమ్మ తీవ్ర గాయాలవడంతో పొన్నూరులోని ప్రభుత్వాస్పత్రికిలో చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పొన్నూరు ఆస్పత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు. మృతురాలు కమలమ్మ భర్త ఆరేళ్ల కిందటే చనిపోయాడు. కుమార్తె గుంటూరులో బీ ఫార్మసీ చదువుతుండగా, కుమారుడు పాలిటెక్నిక్ పూర్తి చేసి ఇటీవలే ప్రైవేటు ఉద్యోగంలో చేరాడు.

# ఘనంగా మహానాయకుడు కొమరం భీం జయంతి ఉత్సవాలు..

## ఏడబ్ల్యుసిపి ఆధ్వర్యంలో వేడుకలు

**నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి**



లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఆదివాసీ మహానాయకుడు కొమరం భీం జయంతిని ఏడబ్ల్యుసిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏడబ్ల్యుసిపి జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "జల్–జంగల్–జమీన్" నినాదంతో భూమికోసం, ప్రజల భుక్తికోసం, ఆదివాసీల స్వాభిమాన కోసం అన్నిటినీ అర్పించి పోరాడిన అమర వీరుడు కొమరం భీం దేశ చరిత్రలో చిరస్మరణీయుడని పేర్కొన్నారు. ప్రతి ఆదివాసీ గూడెంలో, ప్రతి గ్రామంలో కొమరం భీం జయంతి మరియు వర్ధంతిని పండుగలా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యుసిపి జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, విభాగ అధ్యక్షుడు తోలెం వెంకటేశ్వర్లు, జిల్లా ఖజానాదికారి పెండెకట్ల రామనాథం, కాంగ్రెస్ నాయకులు పూనెం శ్రీను, బొల్లి పాపారావు, మలకం స్వామి, పూనెం సమ్మయ్య, మేకల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**చర్ల మండలం నివాస్ న్యూస్**



అక్టోబర్ 22 చర్ల మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో (%ూనజ%) నందు నూతనంగా ఆపరేషన్లు చేయడం మొదలైన సందర్భంగా ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను స్వయంగా వైద్యులు మరియు రోగులను వివరాలు అడిగి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఒక డాక్టర్ గా మొదలైన నా ప్రస్తావనం ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎమ్మెల్యేగా గెలిచే చర్ల మండల కేంద్రంలో గిరిజనులకు మరియు గిరిజనేతరులకు ఆపరేషన్ల కొరకు భద్రాచలం వరకు రావాల్సి వచ్చేది. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి చర్ల పీహెచ్సీ నిధులు కేటాయించి పరికరాలను, వైద్యులను మరియు సిబ్బందిని ఏర్పాటు చేసి ఆపరేషన్ మొదలు పెట్టడం జరిగింది. స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆపరేషన్ లో పాల్గొన్నారు. అనంతరం చర్ల పి హెచ్ సి లో డెంటల్ వైద్య సేవలను ఈరోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా ప్రారంభించారు. డెంటల్ సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎదు

# ఏపీలో గ్రిఫిత్ వర్సిటీ ఇండియా సెంటర్ ఏర్పాటు చేయండి

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో కలిసి పనిచేయండి

## గ్రిఫిత్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ మార్నీ వాట్సన్ తో లోకేష్ భేటీ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 22**



ఆస్ట్రేలియా (గోల్డ్ కోస్ట్): గ్రిఫిత్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ (గ్లోబల్) శ్రీమతి మార్నీ వాట్సన్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గోల్డ్ కోస్ట్ క్యాంపస్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్పోర్ట్స్ కళాశాలలో అధునాతన క్రీడా సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. గ్రిఫిత్ వర్సిటీ ప్రత్యేకతల గురించి మార్నీ వాట్సన్ వివరాలు తెలియజేస్తూ. 1975లో స్థాపితమైన తమ విశ్వవిద్యాలయం ప్రపంచంలోని అగ్రశ్రేణి పబ్లిక్ యూనివర్సిటీల్లో ఒకటిగా ఉందని చెప్పారు. క్వీన్స్ ల్యాండ్ లో యూనివర్సిటీకి గల ఐదు క్యాంపస్ లలో 50వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. సామాజిక న్యాయం (Social justice), స్థిరత్వం (Sustainability), ఆవిష్కరణ (Innovation) రంగాల్లో పేరుగాంచిన తమ విశ్వవిద్యాలయం 2027లో బ్రిస్బేన్ సీబీడీలో కొత్త క్యాంపస్ ప్రారంభించబోతోందని తెలిపారు. భారత్ లో ఐఐటీ రూర్కీతో కలిసి సంయుక్త పరిశోధన, స్టూడెంట్ ఎక్స్ఛేంజి కార్యక్రమాలు, ఆరోగ్యం, నీటివనరులు, టెక్నాలజీ రంగాల్లో అకడమిక్ భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... పబ్లిక్ పాలసీ, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ రంగాల్లో సంయుక్త కార్యక్రమాల కోసం ఆంధ్రప్రదేశ్ –గ్రిఫిత్ విశ్వవిద్యాలయం భాగస్వామ్యం ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. పరిశోధన, విద్యార్థుల మార్పిడి, అవగాహన కార్యక్రమాలను సమన్వయం చేసేలా గ్రిఫిత్ యూనివర్సిటీ ఇండియా సెంటర్ లేదా హబ్ ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయండి. సిలబస్ రూపకల్పన, నైపుణ్య ధృవీకరణ, గ్లోబల్ అకడమిక్ ప్రమాణాల కోసం ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలు, ఏపీ ఎస్ డి సి(ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్)తో భాగస్వామ్యం వహించండి. పునరుత్పాదక శక్తి, వాతావరణ స్థితిస్థాపకత, ప్రజారోగ్యం, నీటి నిర్వహణ రంగాల్లో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు ప్రారంభించండి. గ్రిఫిత్ యూనవర్సిటీ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ విద్యాసంస్థల మధ్య డ్యూయల్–డిగ్రీ లేదా ట్విన్నింగ్ ప్రోగ్రామ్‌లను అభివృద్ధి చేయండి. (ఉదా: SRM-AP, ఆంధ్రా యూనివర్సిటీ, VIT-AP). స్కాలర్‌షిప్‌లు, అధ్యాపకులు, విద్యార్థుల అభివృద్ధికి ఎక్స్ఛేంజి కార్యక్రమాలను ప్రోత్సహించడం). ఈ ఏడాది నవంబర్ 14,15 తేదీల్లో ఏపీలో నిర్వహించే పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ – 2025, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ సమావేశాలకు హాజరుకండి. గ్రిఫిత్ విశ్వవిద్యాలయ ఆవిష్కరణ, స్టార్టప్ మద్దతునిచ్చేలా ఆంధ్రప్రదేశ్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# యూఏఈలో తొలిరోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**



అక్టోబర్ 22 దుబాయ్, అబుదాబిలోని భారత ఎంబసీ రాయబారులతో సీఎం భేటీ.. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివిధ సంస్థలకు వివరించిన సీఎం చంద్రబాబు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటమ్ కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఇండస్ట్రియల్ పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని అవకాశాలు వివరించిన సీఎం. ఏపీకి 1,054 కి.మీ. సుదీర్ఘ తీరప్రాంతం ఉందని తెలిపిన సీఎం చంద్రబాబు.. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నట్లు తెలిపిన సీఎం చంద్రబాబు. లాజిస్టిక్స్ రంగం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్న సీఎం.. సావరిన్ ఫండ్స్ నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశంపై సీఎం ప్రత్యేక చర్చ. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించిన సీఎం చంద్రబాబు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, టీజీ భరత్, ఉన్నతాధికారులు.

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 22**

భీమవరం డీఎస్పీ జయసూర్య ఓ మంచి అధికారి జయసూర్య గురించి పవన్‌కు ఎవరేం చెప్పారో నాకుతెలీదు గోదావరి జిల్లాల్లో పేకాట ఆడటం అనేది సహజం 13 ముక్కలాట నేరం కాదు-రఘురామకృష్ణరాజు కానీ పేకాటపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది కొంతకాలంగా భీమవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో.. పేకాట లాంటి జూదాలు జరగడం లేదు-రఘురామకృష్ణరాజు

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో కొనసాగుతున్న ఈడీ విచారణ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 22**

ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతను చంచల్ గూడమహిళా జైల్లో విచారిస్తున్న ఈడీ కోర్టు అనుమతితో నమ్రతతో పాటు కళ్యాణి, నందిని, సంతోషీ స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తున్న ఈడీ ఈనెల 28 వరకు విచారణకు అనుమతి ఇచ్చిన కోర్టు..

## తెలంగాణలో ఆర్టిఏ చెక్ పోస్టులు మూసివేత బోర్డులు, బారికేడ్లు తొలగింపు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 22**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని రవాణా చెక్ పోస్టులను మూసివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 22న సాయంత్రం 5 గంటల లోపు మూసివేయాలని ఆ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. రెండు నెలల క్రితమే చెక్ పోస్టులను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నా కొనసాగించడంపై ఆర్టీఏపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ట్రాన్స్‌పోర్ట్ చెక్ పోస్టులు మూసివేయాలని రవాణా శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్టుల దగ్గర ఉన్న బోర్డులు, బారికేడ్లు, సిగ్నేజ్ తొలగించాలని ఆదేశించారు. సిబ్బందిని ఇతర శాఖలకు తిరిగి నియమించాలని.. చెక్ పోస్టుల దగ్గర ఎవరూ ఉండొద్దన్నారు. చెక్ పోస్టుల దగ్గర వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని వెల్లడించారు. రికార్డులు, ఫర్నీచర్, పరికరాలు వెంటనే జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయానికి తరలించాలని తెలిపారు. ఆర్థిక, పరిపాలనా రికార్డులను సమన్వయం చేసి భద్రపరచాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ప్రకటనలు ఇవ్వాలని చెప్పారు. చెక్ పోస్టుల మూసివేతపై సమగ్ర నివేదిక అక్టోబర్ 22 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని చెప్పారు రవాణాశాఖ కమిషనర్....

## ఖద్దర్ వర్సెస్ కాకి




**తాడిపత్రి నియోజకవర్గం నివాస్ న్యూస్ అక్టోబర్ 22**

తాడిపత్రి టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు తాడిపత్రి ఏఎస్పీ రంజిత్ కుమార్ చౌదరి పై నోరు పారేసుకున్న జేసీ ప్రభాకర్. ఇలాంటి ఏ ఎస్పీని నేను ఎక్కడా చూడలేదు రాళ్ల దాడి జరుగుతుంటే ఇంట్లో కూర్చొని ఘర్షణ అంతా అయిపోయిన తర్వాత బయటకు వచ్చాడు. తాడిపత్రిలో నువ్వు వచ్చిన తర్వాత క్రైమ్ తగ్గలేదు ... చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత క్రైమ్ తగ్గింది. నువ్వు బయటికి రావాలంటే ఎస్ఐ, సీఐ, కానిస్టేబుల్ లేనిది బయటికి రాలేవు. తాడిపత్రి జెడ్పీ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.

## మైనర్ బాలికపై వృద్ధుడు అఘాయిత్యం?



**కాకినాడ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్22**

కాకినాడ జిల్లా తుని కొండవారపు పేటకు చెందిన మైనర్ బాలికపై వృద్ధుడు అఘాయిత్యానికి ఒడిగట్టిన ఘటన కలకలం రేపింది. తుని పట్టణానికి చెందిన సీనియర్ దళిత నాయకుడు తాటిక నారాయణరావు, తాత అని చెప్పి గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికను బయటకు తీసుకెళ్ళాడు. బాలికను ఊరు చివరిలో గల తోటల్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి యత్నించగా, అక్కడే ఉన్న తోట యజమాని పరిస్థితిని గమనించి ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పాడు. దీనిని గమనిం చిన నారాయణరావు బాలికను స్కూటర్ పై తీసుకొని పరార్ అయ్యారు. ఈ సంఘటనపై బాలిక బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, నారాయణరావును అదుపులోకి తీసుకుని విచారం ప్రారంభించారు. గురుకుల పాఠశాల ఎదుట బాలిక బంధువులు ఆందోళనకు దిగారు. పాఠశాల ప్రిన్సిపాల్ ను కూడా పోలీసులు విచారిస్తున్నారు.

## ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ భూముల్ని గుర్తించాలి : కలెక్టర్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు : ఆక్రమణలలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నంబర్లవారీగా ఆక్రమణలు గుర్తించి, వాటి జాబితా రూపొందించాలని, రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది బృందాలుగా ఏర్పడి క్షుణ్ణంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. కోర్టు కేసులున్న స్థలాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల పట్ల స్పష్టమైన విచారణ చేపట్టాలని, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాల్సిన అంశాలను సైతం సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. మ్యుటేషన్‌లో ఎటువంటి ఫిర్యాదులూ ఉండరాదని, నిర్దేశిత విధానంలో నోటీసులు జారీ చేసి, పక్కాగా విచారణ చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణ సమాచారం కూడా ముందస్తుగా ఇవ్వాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ రానున్న ధాన్యం సేకరణలో పూర్తి సహకారం అందించాలని, ఎరువుల పంపిణీని పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఓ ఎన్.ఎస్.కె.ఖాజా వలి, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, విజయలక్ష్మి, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## గడ్డితో కరెంట్ ఏకంగా ఫ్యాక్టరీకే సప్లయ్

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



అక్టోబర్ 22 పంజాబ్‌లో రైతులు పంట వ్యర్థాలను తగలబెడుతున్నారు. దీనికి ప్రత్యామ్నాయం గా పంట వ్యర్థాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వ సూచనలు, మద్దతు లేకపోవడంతో వాటికి నిప్పు పెట్టడం తప్ప మరో మార్గం లేదంటున్నారు. దీని వల్ల దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాది రాష్ట్రాల్లో కాలుష్యం పెరుగుతోంది. ఓ వైపు పంట వ్యర్థాలకు నిప్పుపెడుతున్న వారిని.. మరో వైపు అదే పంట వ్యర్థాలను ఇంధనంగా మార్చుకుని వ్యాపారం చేస్తున్నారు. పంజాబ్ ఫతేఘర్ జిల్లాలో ఉన్న ఈ పరిశ్రమ పంట వ్యర్థాలను.. విద్యుదుత్పత్తికి ఇంధనంలా వినియోగిస్తోంది. ఇది కాలుష్యం సమస్యను పరిష్కరించడమే కాకుండా ఈ పంట వ్యర్థాలను అమ్మడం ద్వారా రైతులు కూడా లాభపడుతున్నారు. 'పంటవ్యర్థాలు ఓ రకమైన ఇంధనం . చౌకైన ఇంధనం. దీని ప్రాధాన్యత చాలా మందికి తెలీదు.. దీంతో సులభంగా విద్యుదుత్పత్తి చేయచ్చనే విషయం చాలా మందికి తెలియదు. ముందుగా ఈ వ్యర్థాలన్నీ బాయిలర్‌లో వేస్తారు. బాయిలర్ నుంచి ఉత్పత్తి అయ్యే నీటిఆవిరి ద్వారా విద్యుదుత్పత్తి అవుతుంది.

## బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

### కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు!

**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్**



అక్టోబర్22 గ్రామీణ, పట్టణ, ప్రాంతాల ప్రజలు సహకార బ్యాంకు డిపాజిట్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు కోరారు. కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు,ఏజీఎంలు ఇంతియాజ్ అలీ, లోకే రాజశేఖర్,మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది మంథని పట్టణంలో ఇంటింటా తిరుగుతూ కేడీసిసి డిపాజిట్ పథకాలపై అవగాహన కల్పిస్తూ డిపాజిట్ లు సేకరించారు. ఈ సందర్భంగా కేడీసిసి బ్యాంకు డీజిఎం బ్రహ్మానంద రావు మాట్లాడుతూ... సహకార బ్యాంకు చేసే డిపాజిట్ల పై ఖాతా దారులకు పూర్తి భద్రత ఉంటుందని తెలిపారు. ఇతర బ్యాంకు లకంటే ఎక్కువగా సహకార బ్యాంకు లో డిపాజిట్స్ పై అధిక వడ్డీ రేటు పొందవచ్చని తెలిపారు. 333రోజులకు గాను సాధారణ పౌరులకు వడ్డీ రేటు 8శాతం, సీనియర్ , మహిళలకు అత్యధికంగా 8.50శాతం వడ్డీ రేటు ఉందని, దీనిని ప్రజలు, ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు. అంతే గాకుండా బ్యాంక్ ద్వారా దీర్ఘకాలిక, గోల్డ్ లోన్స్, హౌజింగ్ లోన్స్, విదేశీ విద్యా ఋణాలు, మార్టిగేజ్ ఋణాలు, ఎస్ హెచ్ జి, జెఎల్ జి ఋణాలతో పాటు.. అలాగే ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషన్ కు, పిఎంఇజిపి, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ ఋణాలు సేరి కల్చర్, ఆయిల్ ఫాం తోటల పెంపకానికి ఋణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంక్ ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా పథకాలను ఖాతాదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిఈ లు సందెబోయిన శ్రీనివాస్, దిలీప్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్లు మాచిడి శ్రీనివాస్, పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, కీర్తన, లాస్య, బ్యాంకు సిబ్బంది మహేందర్, అమరేందర్, మహేశ్వరి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, మోతుకూరి శేఖర్, రాగం అశోక్, పాల్గొన్నారు.

## ఆదివాసుల హక్కుల పోరాట యోధుడు కొమురం భీం కొత్త శ్రీనివాస్



మంథని నివాస్ న్యూస్ అక్టోబర్ 22 ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు చేసిన వీరుడు, ఉద్యమాల వేగుచుక్క కొమురం భీం అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు బుధవారం మంథని లోని క్యాంపు కార్యాలయం లో కొమురభీం జయంతి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడు తూ. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన యోధుడు కొమురం భీం అని అన్నారు. తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కొమురం భీం అని అన్నారు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడని, ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని,అన్ని రకాల నిజాం అధికారాలను తోసిపుచ్చాడని అన్నారు. కొమురం భీం నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడని, పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ భూమి. అడవి.నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించి కొమురం భీం వీరమరణం పొందాడని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఅర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యనారాయణ, నాయకులు జనగామ నరసింహా రావు, చంద్రు రాజమల్లు, నాగుల రాజయ్య, ఎరుకల మధు, అక్కపాక సది, కొండ మహేందర్, నాగరాజు, దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, పర్శవేని మోహన్, వరుణ్, తదితరులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొలకలూరు పంచాయతీలో గోల్‌మాల్



తెనాలి : గ్రామంలో డయేరియా సోకిన సమయంలో ఊరి ఆపదగా భావించాం. గ్రామపంచాయతీ అధికారులకు సహకరించాం. పంచాయతీ అధికారుల కోరిక మేరకు భోజనం, తాగునీరు.. ఇలా అవసరమైన అన్నింటిని సరఫరా చేసాం. కానీ దానికి సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించలేదు. సర్పంచ్, ఆమెకు బినామీలుగా వ్యవహరించే మరికొందరు బిల్లులు డ్రా చేసి మింగేశారు. నాలుగేళ్లుగా ఎదురు చూస్తున్నాం. అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదు%ౌ% అని కొలకలూరులోని పురవేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో బాధితులు ధ్వజమెత్తారు. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.మండలంలోని కొలకలూరు మేజర్ పంచాయితీ. గ్రామంలో 2022 జూన్లో తాగునీరు కలుషితమై, డయేరియాసోకి పదో తరగతి బాలిక మృతి చెందగా దాదాపు 200 మంది ఎస్సీ కాలనీ నుంచి బాధితులు ఆసుపత్రిపాలయ్యారు. ఆ సమయంలో జిల్లా యంత్రాంగమంతా గ్రామంలో మకాం వేసింది. పరిస్థితిని చక్కదిద్దేందుకు నెలకు పైగా శ్రమించారు. ఎస్సీ కాలనీ మొత్తానికి కుళాయిల ద్వారా తాగునీరు నిలిపివేసి ప్రత్యేకంగా టాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. పంచాయతీలో పారిశుధ్య నిర్వహణకు పనిచేసిన అదనపు కార్మికులు, పరిస్థితిని సమీక్షించేందుకు వచ్చిన అధికారులు, వైద్య శిబిరం నిర్వహించేందుకు మకాం వేసిన వైద్య సిబ్బందికి గ్రామంలో ఓ కేటరింగ్ యాజమాన్యం నుంచి భోజనం సమకూర్చారు. వీటితోపాటు ఇతర సరఫరాదార్లకు పంచాయితీ నుంచి బిల్లులు అరకొరగానే చెల్లించారు. నాలుగేళ్లయినా రూ.లక్షల్లో బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి కాకుండా పంచాయతీలో అత్యవసర పరిస్థితులు, రాజకీయ కోణాల్లో సిబ్బంది నియామకం, వారి జీతాల చెల్లింపు తదితర అంశాల్లోనూ పంచాయతీ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి, ఆమెకు బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న గుంటూరు కృష్ణమోహన్ నిధులను డ్రా చేసి కూడా తమకు చెల్లించలేదనే ఆరోపణలున్నాయి. అంతేకాకుండా డయేరియా పరిస్థితుల అనంతరం పంచాయతీలో పెద్ద ఎత్తున నిధులు గోల్మాల్ అయ్యాయనే కారణంగా అప్పట్లో అధికారులు సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయగా ఆమె కోర్టును ఆశ్రయించి తిరిగి చెక్ పవర్ పొందారు. అయితే ఆ సమయంలో పనిచేసిన కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు పడింది. నిధుల గోల్‌మాల్‌పై విచారణలు కొనసాగుతున్నాయి. అప్పటినుంచి పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శులుగా 10 మంది వ్యవహరించారు. నియోజకవర్గంలోనే పెద్ద గ్రామపంచాయతీ అయినా శాశ్వత ప్రాతిపదికన కార్యదర్శిని నియమించలేదు.

ఓచర్లపై సంతకాలు పెట్టించుకున్నా%ౌ

%ఎస్.నళిని, క్యాటరింగ్ నిర్వాహకురాలు.

పంచాయతీలో డయేరియా సోకిన సమయంలో గుంటూరు కృష్ణమోహన్ కోరిన మీదట రోజువారి చెప్పిన లెక్క మేరకు భోజనాన్ని సమకూర్చాను.

# తెలంగాణ రాష్ట్ర పరిపాలనకు దర్పణం

## ప్రభుత్వ శాఖల సమగ్ర అవగాహన అవసరం !

## చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ( అక్టోబర్ 22 ):

ప్రజలకు సమర్పిస్తున్నది అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తెలంగాణ రాష్ట్రం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుస్థిర పరిపాలన కోసం 50కు పైగా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయి. ప్రతి శాఖ ఒక ముఖ్యమైన రంగాన్ని చూసుకుంటూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కృషి చేస్తోంది.

ప్రజలకు తెలిసి ఉండవలసిన ప్రధాన విషయం

ఎవరు ఏ శాఖలో పని చేస్తున్నారు? వారి బాధ్యతలు ఏమిటి? సమాజానికి వారు ఎలా ఉపయోగపడుతున్నారు? అనే అంశాలపై అవగాహన పెంచడం ద్వారా ప్రజలు ప్రభుత్వ వ్యవస్థను అర్థం చేసుకుని తమ హక్కులను సద్వినియోగం చేసుకోవచ్చు. ప్రజల కోసం – ప్రజాధారిత పరిపాలనకు అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ చైతన్య ప్రస్థానం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో,

ఈ యూనియన్ తెలంగాణ రాష్ట్రంలోని 50 ప్రధాన శాఖల విధులు, బాధ్యతలు, జిల్లా / మండల స్థాయి అధికారుల నిర్మాణం వివరాలను ప్రజల ముందుకు తీసుకొచ్చింది.

ఇది కేవలం ఒక సమాచార పత్రం కాదు ౦ ఇది ప్రజా అవగాహన పుస్తకం,

ప్రతి పౌరుడికి “ఎవరి వద్దకు వెళ్లాలి? ఏ శాఖ ఏ పనికి బాధ్యత వహిస్తుంది?” అనే ప్రశ్నలకు సమాధానం ఇస్తుంది.

తెలంగాణ ప్రభుత్వ పరిపాలన – సమన్వయం, సేవ, సక్రమతకు నిదర్శనం

రాష్ట్ర పరిపాలనలో ప్రతి శాఖ ఒక ముఖ్య క్రమాన్ని నడిపిస్తోంది:

ప్రజా పరిపాలనను సమన్వయం చేసే సాధారణ పరిపాలనా శాఖ (GAD)

ప్రజా భద్రతకు అంకితమైన హోమ్ శాఖ

రైతు బంధువుల అండగా నిలిచే వ్యవసాయ శాఖ

పాఠశాలల నాణ్యతకు దిశానిర్దేశం చేసే విద్యాశాఖ

ప్రజల ఆరోగ్య సంరక్షణలో ముందుండే వైద్య / ఆరోగ్య శాఖ

వెనుకబడిన వర్గాలు, మహిళలు, పిల్లలు, మైనారిటీల అభివృద్ధికి కృషి చేసే సంక్షేమ శాఖలు

రోడ్లు, నీరు, విద్యుత్, అటవీ, పర్యావరణం వంటి రంగాల్లో క్రమశిక్షణతో పనిచేసే మౌలిక వసతుల శాఖలు

ఈ శాఖలన్నీ కలసి తెలంగాణ రాష్ట్ర పరిపాలనను ముందుకు నడిపిస్తున్నాయి.

50 శాఖలు – ఒకే లక్ష్యం: ప్రజా సేవ, ప్రజా అభివృద్ధి

ప్రతి జిల్లా అధికారి, ప్రతి మండల అధికారి ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, ప్రభుత్వం

అమలు చేస్తున్న పథకాల ద్వారా సేవా తత్వాన్ని ప్రజల దాకా తీసుకెళ్తున్నారు.

ప్రజా పరిపాలన సజావుగా సాగాలంటే, ప్రజలకు కూడా అవగాహన అవసరం.

ప్రభుత్వం ఎన్ని శాఖలు నడుపుతున్నదీ, అవి ఏ విధంగా పనిచేస్తున్నాయో తెలుసుకోవడం

చైతన్య పౌరుడిగా మారేందుకు మొదటి అడుగు.

చైతన్యమే మార్పుకు దారితీస్తుంది

జర్నలిస్టుల సమాఖ్య ఈ చైతన్య కార్యక్రమం ద్వారా విద్యార్థులు, మేధావులు, సామాజిక సేవకులు, యువత అందరూ ప్రభుత్వ

నిర్మాణాన్ని అర్థం చేసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిస్తోంది.

తెలంగాణ రాష్ట్రం పారదర్శకంగా, బాధ్యతాయుతంగా, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలంటే ౦

ప్రతి పౌరుడూ ప్రభుత్వ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి.

సమాజం మేలుకొలుపుదాం – అవగాహనతో అభివృద్ధి సాధిద్దాం

ప్రతి శాఖ ఒక చెట్టు లాంటిది, వాటి కలయికే పరిపాలనా అరణ్యం.

అవి సమన్వయంతో, సత్సంకల్పంతో పనిచేసినప్పుడు రాష్ట్రం పచ్చగా, బలంగా, ప్రజల సంతోషానికి నిలయంగా నిలుస్తుంది.

“ప్రజల చేతిలో జ్ఞానం ౦ ప్రభుత్వ చేతిలో అస్త్రంబీ

ఇవి రెండూ కలిసినప్పుడు మాత్రమే సమాజం సుసంపన్నం అవుతుంది.”

# నేడు ఎన్‌టిఆర్ వైద్య సేవ ఆస్పత్రుల ధర్నా




నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి: పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) గురువారం ధర్నా నిర్వహించనుంది. బకాయిల విడుదల కోసం ఎన్‌టిఆర్ వైద్య సేవ నెట్‌వర్క్ హాస్పిటల్స్ 13 రోజుల నుంచి ఉచిత వైద్య సేవలను నిలిపివేశాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడంతో తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నామని ఆషా వెల్లడించింది. గురువారం జరిగే ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నెట్‌వర్క్ హాస్పిటల్స్, ఐఎంఎ, ఎపిఎన్ఎ, ఎపి జూడా, ఎపి ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నుంచి ప్రతినిధులు హాజరవుతారని పేర్కొంది. అయితే ఎన్‌టిఆర్ వైద్య సేవ అనుబంధ (నెట్‌వర్క్) ఆస్పత్రుల బకాయిల్లో రూ.250 కోట్లను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. త్వరలో మరో రూ.250 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఒక ప్రకటనలో తెలిపారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వైద్య సేవల్ని కొనసాగించాలని ఎపి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్, ఇతర సంఘాల ప్రతినిధులను కోరారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.3 వేల కోట్ల బకాయిల వరకు ఆస్పత్రులకు రావాల్సి ఉంది. అసోసియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం చర్చలు నిర్వహించి రూ.250 కోట్లు విడుదల చేస్తామని వెల్లడించింది. బకాయి నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం రోడ్‌మ్యాప్ విడుదల చేయాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. చర్చలు విఫలం కావడంతో ధర్నాకు ఆషా పిలుపునిచ్చింది.

# రూ.40 లక్షల భూమి.. రూ.8 లక్షల పరిహారం




నివాస్ న్యూస్ ప్రతినిధి

మేడికొండూరు : గుంటూరు నుండి నడికుడి మీదగా సికింద్రాబాద్ రైలు మార్గంలో మందపాడు, విశదల, సిరిపురం గ్రామాల్లోని 35 ఎకరాలతోపాటు, గ్రామస్తులు నివాసం ఉండే 200 నివాసాలను ఖాళీ స్థలాలుగా తీసుకోవడానికి రైల్వే అధికారులు నిర్ణయించారు. ఇందుకుగాను బాధితుల నుండి అంగీకార పత్రాలు తీసుకునేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పలువురు బాధితులు సైతం పత్రాలతో అక్కడికి చేరుకున్నారు. అయితే ఇది తెలిసిన కౌలురైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ అక్కడికెళ్లి అధికారులను నిలదీశారు. భూములు సేకరించాలంటే నిబంధనల ప్రకారం తొలుత ఆయా గ్రామాల్లో ప్రజలకు సమాచారం ఇచ్చి గ్రామసభ ఏర్పాటు చేయాలని, వారికి విషయాలను వివరించిన తర్వాత పరిహారం ఎంతిస్తారో చెప్పాలని, ఆ తర్వాతే అంగీకార పల్రతాలు తీసుకోవాలని అన్నారు. ఇవేమీ చేయకుండానే పత్రాలు ఎలా తీసుకుంటున్నారని ప్రశ్నించారు. ఇవన్నీ భూసేకరణ చట్టం–2013 నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఎకరాకు రూ.8 లక్షల చొప్పున పరిహారం ఇస్తామన్నారని కొందరు బాధితులు చెప్పగా దీనిపైనా అధికారులను రామకృష్ణ నిలదీశారు. అధికారులు ప్రతిపాదించిన ప్రాంతాల్లో ఎకరా రూ.40 లక్షల వరకు మార్కెట్ ధర ఉంటుందని, అలాంటప్పుడు రూ.8 లక్షలతో సరిపెట్టాలని చూడ్డం అన్యాయమని అన్నారు. చట్ట ప్రకారం ఉన్న నిబంధనలన్నీ బాధితులకు గ్రామ సభల ద్వారా వివరించాలని, న్యాయమైన పరిహారాన్ని నిర్ణయించాలని, ఆ తర్వాతే అంగీకార పత్రాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నీ విన్న బాధితులు తాము తెచ్చిన అంగీకార పత్రాలను సైతం అధికారులకు ఇవ్వకుండా వెనుదీయడంతో అధికారులు కూడా%ౌ% ఈ విషయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పి అక్కడి నుండి వెళ్లిపోయారు.

# ఇద్దరు పిల్లల రూల్‌ను ఎత్తివేసేందుకు ఆర్డినెన్స్

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ఆర్డినెన్స్ బిల్లుపై సీతక్క సంతకం క్యాబినెట్ ఆమోదం తర్వాత గవర్నర్‌కు

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 22 ఇద్దరికన్నా ఎక్కువ మంది పిల్లలుంటే గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను ఎత్తివేస్తూ ఆర్డినెన్స్‌ను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్డినెన్స్‌కు సంబంధించిన బిల్లు పైన మంగళవారం నాడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి సంతకం అయిన తర్వాత క్యాబినెట్ ముందుకు రానుంది. ఆర్డినెన్సు బిల్లును క్యాబినెట్ ఆమోదించిన తర్వాత గవర్నర్ వద్దకు పంపనున్నారు. గవర్నర్ ఆ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం–2018లోని సెక్షన్ 21(3) ప్రకారం ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు గ్రామీణ స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు. 1995కు ముందు ఇద్దరు మించి పిల్లలు ఉన్న వారికి మాత్రం సడలింపు ఇచ్చారు. అయితే, రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ సమర్థంగా అమలవుతున్న నేపథ్యంలో ఈ ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయాలంటూ కొంత కాలంగా స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపైన చర్చించింది. ఆ నిబంధనను ఎత్తివేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. కానీ, ఈ నిర్ణయం అమల్లోకి రావాలంటే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం–2018కు సవరణ చేసి అసెంబ్లీ ఆమోదించాల్సి ఉంటుంది. శీతాకాలం అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు ఇంకా సమయం ఉండటం, హైకోర్టు ఆదేశాల మేరకు త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో చట్ట సవరణను ఆర్డినెన్సు రూపంలో తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదిలా ఉండగా, స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించేందుకు గురువారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఆ భేటీలో పంచాయతీరాజ్ చట్ట సవరణ ఆర్డినెన్సును రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించి.. గవర్నర్ ఆమోదం కోసం రాజ్‌భవన్‌కు పంపనుంది.

# జన్ను రవి పుట్టినరోజు వేడుకలు

## పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు




ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ అక్టోబర్ 22

ములుగు జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, మదనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జన్ను రవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అక్టోబర్ 22న జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పాల్గొని కేక్ కట్ చేసి రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జన్ను రవి, పుట్టినరోజు గుర్తుగా ములుగు జిల్లా గ్రంథాలయ కేంద్రానికి 10 భారత రాజ్యాంగ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ములుగు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్ కుమార్, ములుగు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు. జన్ను రవి సామాజిక సేవా భావంతో ముందుకు సాగుతూ, రాజ్యాంగ విలువలను ప్రజల్లో విస్తరించాలనే ఉద్దేశంతో పుస్తకాలను అందజేయడం ప్రశంసనీయమని నాయకులు అభిప్రాయపడ్డారు.

# రాయితీల కోసం ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తల నిరసన



నివాస్ న్యూస్ ప్రతినిధి

మంగళగిరి (గుంటూరు జిల్లా) : తమకు రావాల్సిన రాయితీలు మొత్తం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరిలోని పరిశ్రమల శాఖ కార్యాలయం వద్ద ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తలు బుధవారం నిరసన తెలిపారు. అనంతరం పరిశ్రమల శాఖ డైరెక్టర్ శుభం బన్సల్‌కు వినతి పత్రం ఇచ్చి 40 నిమిషాలకు పైగా చర్చించారు. జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఈడ్పుగంటి అనార్‌బాబు, ఈరా రాజశేఖర్ నాయకత్వంలో ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తల బృందం పలు అంశాలను వివరించింది. తాము అత్యంత దయనీయ స్థితిలో ఉన్నామని, తమకు రావాల్సిన రాయితీల బకాయిలు 30 శాతమే విడుదల చేస్తే అస్సలు సరిపోవని, వంద శాతం విడుదల చేస్తేనే పరిశ్రమలను కొనసాగించగలమని చెప్పారు. ఈ సమస్యపై గత ఆగస్టులో ధర్నాతో పాటు సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, అడిషనల్ డైరెక్టర్‌కూ పలుమార్లు విన్నవించామని చెప్పారు. జిఓ ఏడుపై ఉన్న అభ్యంతరాలను తొలగించాలని కోరారు. ఎపిఐఐసి ఆధ్వర్యంలో ప్లాట్లు కేటాయించే సందర్భంలో ఇచ్చే రాయితీని పెరుగుతున్న భూముల ధరలకు అనుగుణంగా రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షలు పెంచాలని, భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిలో ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రాధాన్యమివ్వాలని డిమాండ్ చేశారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు కేటాయించిన బడ్జెట్‌ను దారిమళ్లించొద్దని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ%ౌ% నెలాఖరులోగా రాయితీలను విడుదల చేస్తామని, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులనూ సత్వరం రాష్ట్ర కార్యాలయానికి తెప్పించుకుంటామని, పల్నాడు జిల్లాకు జిఎంని నియమిస్తామని హామీనిచ్చినట్లు జెఎసి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పినమాల నాగకుమార్, జంగా త్రిమూర్తులు, చినమౌలాలి, వి.భక్తవత్సలం, కారెం శ్రీనివాస్, అన్నవరపు అవినాష్, నాగులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండ మండల పరిషత్ కార్యాలయంలో టక్ అధికారిదే హవా,

**ప్రభుత్వ మహిళా ఉద్యోగులు పురుషులు పట్ల నోటి దురుసుతనం ప్రవర్తిస్తున్న తీరు, భయభ్రాంతులకు గురి అవుతున్న పలు ససివాలయాల ఉద్యోగస్తులు, మంత్రి డాక్టర్ డోలాబాల వీరాంజనేయ స్వామికి లిఖితపూర్వకముగా ఫిర్యాదు చేయబోతున్న ససివాలయాల ఉద్యోగస్తులు, ఈ అధికారికి వెనుక అండ, ఒక కరెంటు షాక్ ఉద్యోగి, తీరు మారకపోతే, కలెక్టర్ కి, డిపిఓ కి ఫిర్యాదు చేయబోతున్న వైనం, ఈ ప్రభుత్వ ఉద్యోగస్తుడు మాకొద్దు బాబోయ్, మంత్రి స్వామి నియోజకవర్గంలో, ప్రభుత్వ ఉద్యోగస్తుల పట్ల అసభ్య పదజాలాలు ఏమిటి,**

సింగరాయకొండ, నివాస్ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గత కొద్ది రోజులకు రోజుల నుంచి కార్యాలయంలో పనిచేస్తున్న ఒక టక్ ప్రభుత్వ ఉద్యోగస్తుడు ఒకరు, మండల పరిధిలోని పలు ససివాలయాలలో పనిచేస్తున్న, ప్రభుత్వ మహిళ పురుషులు ఉద్యోగస్తుల పట్ల, తన నోటికి వచ్చినట్లు అనరాని మాటలు, క్రింది స్థాయి సిబ్బంది పట్ల తన నోటి దురుసుతనం, వ్యవహార శైలిపై, ఇటు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళ ఉద్యోగస్తులు పలువురు, ప్రభుత్వ ఉద్యోగస్తులు పురుషులు, పలువురిని భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా, తన నోటికి వచ్చిన ఏ పదం అంటే ఆ మాట, అనరాని మాటలు క్రింది స్థాయి సిబ్బందిపై నోటి దురుసుతనం ప్రవర్తించడంతో, ఉద్యోగస్తులు పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అయితే ఈ నేపథ్యంలో భాగంగా మండల పరిధిలో ససివాలయాలపై హవా కొనసాగిస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగస్తుడు ఒకరు క్రింది స్థాయి ఉద్యోగస్తుడు తన నోటి దురుసుతనం మాటలతో ససివాలయాల అధికారులు పలువురు మానసికముగా గురి అవుతున్నారని మాపై ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులు ఒకరు( టక్) ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా ఉండి సకాలంలో మా సిబ్బంది పట్ల ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు మా ద్వారా అందించి మాకు ఇంకా అనగా మరికొన్ని పలు సూచనలు సలహాలు ఇచ్చి పాలనయంత్రాంగాన్ని గాడిలో పెట్టవలసిన టక్కు ప్రభుత్వ ఉద్యోగస్తుడు అలా ప్రవర్తించడం వెనక ఆంతర్యం ఏమిటని మండల పరిధిలోని పలు ససివాలయాల సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇతనికి తోడు మరో ప్రభుత్వ ఉద్యోగస్తులని పిఏగా ఏర్పాటు చేసుకున్నాడని పలువురు ఉద్యోగస్తులు ఆరోపిస్తున్నారు, టక్కు ప్రభుత్వ ఉద్యోగస్తుడు ఒకరు మండల పరిషత్ కార్యాలయంలో ఉంటూ తన విధులు సక్రమంగా నిర్వర్తించుకోవాలి తప్ప, మాపై అజమాయిషి దౌర్జనముగా చేయటం వెనక ఆంతర్యం ఏమిటి అంటూ పలువురు సచివాలయాల ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీని వెనుక కర్త కర్మ క్రియ, సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగస్తుడు ( కరెంట్ షాక్ ) తాను చెప్పిన విషయాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఏ సశివాలయములోనైనా సరే ఈ ఉద్యోగస్తుడు చెప్పిన పేరు గల వ్యక్తులపై టక్కు ఉద్యోగస్తుడు హల్ చల్ చేస్తుండడం ఇటు ప్రజల్లో అటు అధికారుల్లో ఇటు రాజకీయ నాయకుల్లో పెద్ద చర్చిని అంశముగా మారింది, ఇక్కడ మరొక విచిత్రం ఏమిటంటే టక్కు ఉద్యోగస్తుడు రైల్వే స్టేషన్ లో రైలు దిగినప్పుడు నుంచి సదరు ఆ ఉద్యోగస్తుడికి ఉదయం సాయంత్రం రెండువేళల్లో ఒక దిశక్ర వాహనం మీద ఎగుమతి దిగుమతి చేస్తుండడం పట్ల సదరు ఒక ఉద్యోగస్తుడికి పి ఏ గా మారి క్రింది స్థాయి ఉద్యోగస్తుడు చెప్పిన మాటలు సదరు పెద్ద ఉద్యోగస్తుడు ససివాలయాల ఉద్యోగస్తులపై టక్కు ప్రభుత్వ ఉద్యోగస్తుడు ఒకరు ఉద్యోగస్తుల పట్ల అక్రమముగా నోరు జారి మాటలు మాట్లాడడం సచివాలయాల ఉద్యోగస్తులు తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మంత్రి స్వామికి కలెక్టర్, డిపిఓ కి) ఫిర్యాదు చేయబోతున్న అధికారులు, సింగరాయకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న టక్కు ప్రభుత్వ ఉద్యోగస్తుడు ఒకరు క్రింది స్థాయి సిబ్బంది అనగా పలు ససివాలయాల ఉద్యోగస్తులు పట్ల వినరాని మాటలు చెప్పలేని మాటలు ఆ ఉద్యోగస్థుడు క్రింది స్థాయి ఉద్యోగస్తుల పట్ల ఏ విధంగా మాట్లాడుతున్నాడో, ఆ దేవుడికి తెలియాయంటూ పలు ససివాలయాల




ఉద్యోగస్తులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని పలువురు ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు టక్కు అధికారి ఉండేది సుదూర ప్రాంతం, నుంచి సింగరాయకొండ పట్టణానికి ట్రైన్లో రెండు పూటలు రాకపోకలు కొనసాగించాల్సిందే, అసలు ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ఉద్యోగం ఎక్కడ ఉంది, అక్కడే కాపురం ఉండాలి, అన్న పదాన్ని పూర్తిగా విస్మరించి, తన ఇష్టానుసారంగా వ్యవహరించడం ఉద్యోగస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు, పలువురు మహిళల ఉద్యోగస్తుల పట్ల చెప్పరాని మాటలు అంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు, సదరు ఉద్యోగస్తులకి సపోర్టు వత్తాసు పలుకుతున్న కరెంటు షాక్ ఉద్యోగస్తుడు వెనుక ఉండి కథ నడిపిస్తున్నాడని పలువురు సచివాలయాల ఉద్యోగస్తులు ఆరోపిస్తున్నారు, నేడు రేపు కలెక్టర్ డిపిఓ కి మంత్రికి ఫిర్యాదు చేయబోతున్నారు, ప్రకాశం జిల్లా కొండపి తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మరియు సచివాలయం వాలంటరీ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నియోజకవర్గంలో, ససివాలయాల ఉద్యోగస్తులు మంత్రి డాక్టర్ స్వామి సహకారంతో ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న సచివాలయ ఉద్యోగస్తుల పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, మంత్రి డాక్టర్ స్వామి ఆదేశాల ప్రకారం నియోజకవర్గ పరిధిలో ఉన్న సింగరాయకొండ మండలం ప్రజలకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా రాజకీయ పార్టీలకు అతీతంగా పాలన యంత్రాంగం పట్ల ప్రజలకు సేవలు ససివాలయాల ఉద్యోగస్తులు ద్వారా పాలన అందిస్తుంటే, ఈ టక్కు ఉద్యోగస్తుడు వ్యవహార శైలి పై మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సంబంధిత అధికారులు ద్వారా విచారణ జరిపించి పది సచివాలయాల పరిధిలో ఉన్న ఉద్యోగస్తులని విచారించినట్లయితే వారు చెప్పే మాటలు పూర్తిస్థాయిలో టక్ అధికారిపై పూర్తిగా వ్యతిరేకత చెప్పడం ఖాయమని పలువురు ఉద్యోగస్తులు చెప్పకుంటున్నారు, ఏది ఏమైనప్పటికీ టక్కు అధికారికి సపోర్ట్ చేస్తున్న కరెంటు షాక్ అధికారి వెనక ఉండి ససివాలయాల ఉద్యోగస్తులపై టక్ అధికారిని ఉసి కలిపి అనరాని మాటలు అనిపించడం ఎంతవరకు సమంజసం అని ససివాల ఉద్యోగస్తుల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, టక్కు అధికారికి అరాచకాలపై విచారణ చేయించినట్లయితే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తాయని పలు సచివాలయాల ఉద్యోగస్తులు మంత్రి డాక్టర్ స్వామికి కలెక్టర్ కి, డిపిఓ కి విన్నపించుకుంటున్నారు,

# తాసిల్దార్ కార్యాలయంలో అనధికారిక నియమకం

**దమ్మపేట తాసిల్దార్ కార్యాలయంలో అనధికారిక వీఆర్ఏ హవా అధికారికమా అనధికారిక నియామకమా తెలియాల్సి ఉంది గతంలో తలారిగా చేసి, తన "తమ్ముని కొడుకును నేడు వీఆర్ఏ గా చలామణి చేస్తూ, అది ఎలా సాధ్యం ?**

(దమ్మపేట) నివాస్ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉన్నత అధికారుల కళ్ళుగప్పి వీఆర్ఏ ఉద్యోగం వెలగబెడుతున్న ముదగండ్ల నాగేందర్ రావు అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా వీఆర్ఏగా అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్రరావు పూర్తి వివరాల్లోకి వెళితే గతంలో ముదగండ్ల పెద్ద వెంకటేష్ తండ్రి నాగయ్య తలారి ఉద్యోగం చేసేవారు గత రెండు సంవత్సరాల క్రితం పెద్ద వెంకటేష్ తమ్ముడు చిన్న వెంకటేష్ కొడుకు నాగేంద్రరావు అధికారుల దృష్టి మరల్చి వీఆర్ఏగా ఉద్యోగం నిర్వహిస్తున్నాడు దమ్మపేట తాసిల్దార్ కార్యాలయంలో అతడు చెప్పిందే వేదం అతగాడు ఇప్పుడు దమ్మపేట మండలంలో వడ్డీ వ్యాపారి అయ్యాడు అంటే అతను వీఆర్ఏగా రెండు సంవత్సరాలుగా ఏ విధంగా చలామణి అవుతున్నాడు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది త్వరలో పెర్మనెంట్ గా నియామక పత్రం అందుకోబోతున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి తలారిగా విధులు నిర్వహించిన పెద్ద వెంకటేష్ వారసత్వంగా వారసుడు రాజా ఉద్యోగం చేయాల్సింది ఏమి జరిగిందో ఏమో గాని అతని స్థానంలో వీఆర్ఏ గా ముదగండ్ల పెద్ద వెంకటేష్ తమ్ముడు చిన్న వెంకటేష్ కుమారుడు నాగేంద్రరావు విధులను నిర్వహిస్తున్నాడు అతని టూ వీలర్ బైక్ పైన రెవెన్యూ డిపార్ట్మెంట్ అని రాసుకొని దర్జాగా అక్రమ పద్ధతిలో విధులు నిర్వహిస్తూ ఉన్నాడు ఇదంతా ఉన్నతాధికారులకు తెలిసే జరుగుతుందా అన్నది ప్రశ్న ఇప్పటికే అతను ఎంతోమందికి అధికారికంగా బై నెంబర్లు ఇవ్వడం జరిగింది ఇతగానికి అధికారులు ఎందుకు సపోర్ట్ చేస్తున్నారు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది త్వరలో అధికారికంగా పర్మనెంట్










లెటర్ అందుకోబోతున్న ఆనందంలో ఉన్నాడు మరి ఇది అధికారిక నియామకమా అనధికారికా నియామకమా తెలియాల్సింది గతంలో అనేక పత్రికలలో ప్రచురించినప్పటికీ అధికారులు అనధికారిక నియామకంపై చర్యలు తీసుకపోవడం వెనుక అంతర్యం ఏమిటి అని ప్రశ్నిస్తున్న ప్రజలు ఇప్పటికైనాఉన్నతాధికారులు దమ్మపేట తాసిల్దార్ కార్యాలయంలో పై దృష్టి పెట్టి అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న అతనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా దమ్మపేటగ్రామప్రజలుకోరుకుంటున్నారు

## 20 రోజులుగా తాగునీరు లేదు : రోడ్డెక్కిన మహిళలు

ఆలూరు (కర్నూలు) : నివాస్ న్యూస్ ప్రతినిధి :20 రోజులుగా కాలనీలో తాగునీరు లేదని బుధవారం ఆలూరులోని మహిళలంతా ఖాళీ బిందెలతో రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. ఆలూరు మండల కేంద్రంలోని వడ్డే వీధిలో 20 రోజులుగా తాగు నీరు రావడం లేదని జాతీయ రహదారి (167) చెక్ పోస్ట్ వద్ద బుధవారం మహిళలు స్వచ్ఛందంగా ఖాళీ బిందెలతో రోడెక్కి రాస్తోరోకో చేపట్టడం జరిగింది. వీరికి మద్దతుగా సిపిఎం, మహిళా సంఘం నాయకులు పి.హనుమంతు, షేకున్ భీ మద్దతు తెలుపుతూ రాస్తోరోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆలూరు ప్రాంతానికి తాగునీరు అందించడంలో విఫలం చెందారన్నారు. కాలనీలలో 20 రోజులైనా తాగు నీరు రాకపోతే ఏమి తాగాలని మహిళలు మండిపడ్డారు. వాటర్ లైన్ మెన్ లు తాగునీరు వదలాలని అడిగితే వారు దురుసుగా మాట్లాడుతున్నారని కాలనీ వాసులు ఆరోపించారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ అధికారులు, సర్పంచ్ సమన్వయ లోపంతో ఆలూరు పట్టణంలో తాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.


## తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్ధమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

## స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫొటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్ధవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.

# నివాస్ న్యూస్

## జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.